తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 93 పేజీలు: 4 ఎడిటర్ : బక్కరవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 9 -11-2024 వెల: 5/రూ -


## సమోసాలు పోయాయని సీఐడీ విచారణ

ముఖ్యమంత్రి కార్యక్రమంలో సమోసాలు మిస్సింగ్

హిమాచల్‌లో సరికొత్త వివాదం

కాంగ్రెస్ సర్కారు తీరు పట్ల విమర్శలు





2లో



## బాధపెట్టి ఉంటే మన్నించండి

వీడ్కోలు సమావేశంలో సీజేఐ భావోద్వేగం

10న పదవీ విరమణ


బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా

2లో

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత హేయం



# సోషల్ సైకోలపై సీఎం నిర్దేశం



### డీజీపీ, నిఘా చీఫ్‌లతో సమావేశం

ఉపేక్షిస్తే రాష్ట్రానికే తీవ్ర ముప్పని స్పష్టీకరణ

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఊరుకోవద్దని విస్పష్ట ఆదేశాలు

ఇప్పటికే మూలాలు గుర్తించాం.. చర్యలు మొదలయ్యాయి

త్వరలోనే కూకటి వేళ్లతో పెకలిస్తాం

రాష్ట్రవ్యాప్తంగా యాగీకి వైసీపీ కుట్ర

నిరసనల పేరుతో రచ్చ చేసేలా ప్రణాళిక

సీఎంకు వెల్లడించిన డీజీపీ, నిఘా బాస్!

అమరావతి: “విషపు నాగుల కోరలు పీకేయండి. ప్రజలకు వాస్తవాలు తెలియాలి.. ఆ బాధ్యత మేం తీసుకుంటాం. ఎక్కడా వెనుకడుగు వేయద్దు” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచారం.

2లో



# అడ్డొస్తే బుల్డోజర్లు ఎక్కిస్తా: సీఎం రేవంత్

ఇది ట్రైలరే.. అసలు సినిమా ముందుంది

అడ్డుపడతామన్న వాళ్లు ధైర్యముంటే తేదీ చెప్పండి..

మీరు నాతో కలిసి రాకపోతే రాయికట్టి మూసీలో ముంచుడే

మూసీ నది అణుబాంబుకంటే ప్రమాదకరంగా తయారైంది

ఈ పాపం తగలక తప్పదు.. ప్రజలు మూసీలో పాతరేస్తారు

ప్రధాని మోదీ సబర్మతి, గంగా నదిని ప్రక్షాళన చేస్తే గొప్పదా?

మేం మూసీ ప్రక్షాళన చేస్తే నకిలీ బీజేపీ లీడర్లకు గిట్టడం లేదా?

30 రోజుల్లో మూసీ ప్రాజెక్టు డిజైన్లను పూర్తి చేస్తామని వెల్లడి

“మూసీ పునరుజ్జీవ పాదయాత్ర ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా ముందుంది. 2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ చార్మినార్ వరకు పాదయాత్ర చేస్తా. బిల్లా రంగాలు, చార్లెస్ శోభారాజ్‌లు కలిసి రావాలి.

2లో

యాదాద్రి: “మూసీ పునరుజ్జీవ పాదయాత్ర ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా ముందుంది. 2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ చార్మినార్ వరకు పాదయాత్ర చేస్తా. బిల్లా రంగాలు, చార్లెస్ శోభారాజ్‌లు కలిసి రావాలి. మిమ్మల్ని ఇక్కడి ప్రజలు రానిస్తారో.. నడుముకు తాడుకట్టి మూసీలో ముంచేస్తారో చూద్దాం. సంగెం శివయ్య సంకల్పంతో మూసీ నదిని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింపజేస్తాం”అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం సమీపంలో మూసీ నది వద్ద పాదయాత్ర నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మూసీ పునరుజ్జీవ సభలో ప్రసంగించారు.

## ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

జిల్లాలో 17 నుంచి ధాన్యం సేకరణ

రైతులకు కావాల్సిన చోటే విక్రయాలు

ఒడిశా ధాన్యాన్ని ఇక్కడ నివారించాలి

వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




శ్రీకాకుళం, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ‘జిల్లాలో ఈ నెల 17 నుంచి ధాన్యం సేకరిస్తాం. రైతులు పండించే ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామ’ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. శుక్రవారం జిల్లాలో ధాన్యం కొనుగోలుపై కలెక్టరేట్‌లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమక్షంలో సమీక్ష నిర్వహించారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ‘రానున్న మూడు, నాలుగు నెలలు చాలెంజ్‌గా తీసుకుని.. రైతుల వద్ద ధాన్యం సేకరణ చేపట్టాలి. ఒడిశా నుంచి ధాన్యం రాకుండా నివారించాలి. గత ఐదేళ్లు ధాన్యం సేకరణ సక్రమంగా జరగలేదు.

2లో



## హైదరాబాద్‌లోనే ఉన్నా: కేటీఆర్

ఏసీబీ లాంటి మీ ఏజెన్సీలను ఎప్పుడు పంపినా స్వాగతిస్తా

చాయ్ బిస్కెట్లు ఇస్తా.. మీ బర్త్‌డేకు కేక్ కట్ చేస్తానంటే ఇప్పిస్తా

సీఎం రేవంత్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యలు

మూసీ ప్రాంతంలో పాదయాత్ర చేసే దమ్ముందా అని నిలదీత

2లో



2లో

## ఏక్ హై తో సేఫ్ హై

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పిలుపు

కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోందని మండిపాటు

ఆర్టికల్ 370ని మళ్లీ తెచ్చే శక్తి ఎవరికీ లేదని వెల్లడి

ధూలే/నాసిక్: మనమంతా ఒక్కటిగా కలిసికట్టుగా ఉంటేనే ఎప్పటికీ సురక్షితంగా

# నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్చెరు పెద్దాసుపత్రి

## సేవల్లో దేశంలోనే ఏడవ స్థానంలో నిలవడం ప్రశంసనీయం

## త్వరలో 1.5 కోట్ల రూపాయలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం

## పటాన్చెరు శాస నసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు నవంబర్ 08( డైలీ రిపోర్ట్):** ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరేందిన పటాన్చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడంతోపాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శు క్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి ప్రాంగణం తో పాటు చుట్టుపక్కల శానిటేషన్ సరిగా చేయడం లేదని సంబంధిత కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, వైద్యులు, సలహా సంఘం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. ఇటీవల కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించడం పట్ల ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని అభినందించారు. త్వరలోనే అవార్డు రావడంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరిని సన్మానించబోతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఆక్సిజన్ ప్లాంట్, జనరేటర్,. మురుగునీటి సమస్య, పెయింటింగ్, నీటి సంపు మోటార్లు, లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల సహకారంతో పైన పేర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వీటితోపాటు అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, కమిటీ సభ్యులు గాయత్రి పాండు, కంకర సీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

# అడ్డొస్తే బుల్డోజర్లు ఎక్కిస్తా: సీఎం రేవంత్



వివరాలు సీఎం రేవంత్ మాటల్లోనే.. "ఒకనాడు మంచి నీటిని అందించిన మూసీ నది.. ఇప్పుడు మురికికూపంగా మారి విషాన్ని చిమ్ముతోంది. పాలకులు పగబట్టారా? లేక దేవుడు శాపంపెట్టాడా అని మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు బాధపడుతున్నారు. మూసీని పునరుజ్జీవింపజేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. మూసీ పునరుజ్జీవనం కోసం మంచి సంకల్పం తీసుకున్నాను. ఇది నా జన్మదినం కాదు.. ఇక్కడికి రావడంతో నా జన్మధన్యమైంది. సంగెం శివయ్యను దర్శించుకుని సంకల్పం తీసుకున్నా. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. మూసీ ప్రక్షాళన వద్దంటే చరిత్రహీనులుగా మిగులుతారు. మూసీ కాలుష్యంతో ఈ ప్రాంతంలో కులవృత్తులు చేసుకునే పరిస్థితి లేదు. ఇక్కడి చెరువుల్లో చేపలు బతికే పరిస్థితి లేదు. ఇక్కడ పండిన పంటలను తినే పరిస్థితి లేదు. చివరికి ఇక్కడ పశువుల పాలు తాగాలన్నా ఆలోచించాల్సిన దుస్థితి ఏర్పడింది. 40 ఏళ్ల క్రితం వరకు స్వచ్ఛమైన నీరు పారిన మూసీ నది వెంట పాడిపంటలతో ఎంతో సంతోషంగా బతికిన ఇక్కడి ప్రజలు.. ఇప్పుడు భూములు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

ప్రజలకు వరంగా ఉండాల్సిన మూసీ శాపంగా మారుతోంది. అందుకే మూసీ ప్రక్షాళన చేయాలో లేదో ఒక్కసారి ఆలోచించండి. బీఆర్ఎస్ నేతలకు దోచుకోవడమే తప్ప ప్రజలకు మేలు చేయడం తెలియదు. అందుకే మూసీ ప్రక్షాళనను అడ్డుకోవాలని చూస్తున్నారు. బిల్లారంగాలు ప్రజలవైపు ఉంటారో, లేదో తేల్చుకోవాలి. మూసీ ప్రక్షాళనకు అండగా ఉంటామని చెప్పిన కమ్యూనిస్టులకు సీఎంగా ధన్యవాదాలు చెప్తున్నాను. కేసీఆర్.. నీ బిడ్డ మూడు నెలలు జైలుకు పోతేనే నీకు దుఃఖం వస్తే.. మూసీ పరీవాహక ప్రాంతాల బిడ్డల కాళ్లు చేతులు వంకర పోతుంటే నీకు పట్టదా? నీకు పాపం తగలక తప్పదు. నువ్వు కుక్కచావు చస్తావ్ కేసీఆర్. నల్లగొండ ప్రజలు నీకు ఓట్లు వేయలేదనా కేసీఆర్.. మూసీ ప్రక్షాళన అడ్డుకోవాలని చూస్తున్నావ్. నల్లగొండ జిల్లా పౌరుషాల గడ్డ. మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారు. నాకు డబ్బులు కావాలంటే నల్లగొండ జిల్లానే కావాలా? నువ్వు తెచ్చిన ధరణిలో అబ్రకదబ్ర చేస్తే కోట్లాది రూపాయలు రావా? మూసీ పునరుజ్జీవం జరిగి తీరుతుంది. ప్రక్షాళన చేయకపోతే నా జన్మ ఎందుకు? మూసీ ప్రాంతాల్లో మహిళలు గర్భం దాల్చే పరిస్థితి లేదు. ఒకవేళ గర్భం దాల్చినా అంగవైకల్యంతో పిల్లలు జన్మిస్తున్నారు. జపాన్లోని హిరోషిమా, నాగసాకిలపై వేసిన అణుబాంబు కన్నా అత్యంత ప్రమాదకరంగా మూసీ నది తయారైంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ అతిపెద్ద విస్ఫోటనాన్ని మూసీ రూపంలో ఎదుర్కోబోతోంది.

# హైదరాబాద్‌లోనే ఉన్నా: కేటీఆర్

హైదరాబాద్: 'ముఖ్యమంత్రి గారూ.. అరెస్టు భయంతో మలేసియాకు పారిపోయాయినంటూ మీ అనుకూల మీడియాలో వార్తలొచ్చాయి. నేను హైదురాబాద్‌లోనే ఉన్నా.. ఏసీబీలాంటి మీ ప్రభుత్వ ఏజెన్సీలను ఎప్పుడు పంపినా స్వాగుతం పలుకుతా. వారికి చాయ్‌తోపాటు ఉస్మానియా బిస్కెట్లు కూడా ఇస్తా. మీ బర్త్‌డే సందర్భంగా వారు కేక్ కట్ చేస్తానంటే నేను ఇప్పిస్తాను' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ 'ఎక్స్'లో సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేశారు. 'సీఎంకు హ్యాపీ బర్త్‌డే.. నా అరెస్టు కోసం ఆయన ఉవ్విళ్లూరుతున్నారు. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిన ఘటనలో మీరు 'ఈస్ట్ ఇండియా కంపెనీ'అంటూ సంబోధించిన సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టగలరా. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నుంచి ఆంధ్రా కాంట్రాక్టర్‌ను తొలగించే దుమ్ముందా. సీఎం హోదాలో ఒక కాంట్రాక్టు సంస్థకు గులాంగిరి చేస్తున్నావా'అని కేటీఆర్ మండిపడ్డారు. 'మూసీ ప్రాజెక్టు బాధితులను పట్టించుకోకుండా మరోచోట సీఎం పాదయాత్ర చేస్తూ పుండు ఒక చోట అయితే మందు మరోచోట అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. వేల ఇళ్లను కూల్చివేసేందుకు ప్రణాళికలు వేసి..లక్షలాది మందిని నిరాశ్రయులను చేసే ప్రణాళిక వేసిన సీఎం దొడ్డిదారిన మరోచోట పాదయాత్ర డ్రామా చేస్తున్నారు. లక్షలాది మంది ఆక్రందనలకు కేరాఫ్‌గా మారిన హైదరాబాద్ మూసీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేసే ధైర్యం, చిత్తశుద్ధి సీఎంకు లేదు. దశాబ్దాలపాటు వ్యర్థాలు కలుస్తుంటే అరవై ఏళ్లు కళ్లుండీ చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ వ్యవహరించింది. మూసీ దోపిడీ ప్రాజెక్టు కన్సల్టెంట్లతో మూడురోజుల పాటు చర్చించే సమయం సీఎంకు ఉంది. కానీ ఆరు గ్యారంటీల అమలుపై సమీక్షించేందుకు సమయం లేదా. మోసపూరిత హామీలను పక్కన పెట్టి కమీషన్ల కోసం మూసీ ప్రాజెక్టును నెత్తిన పెట్టుకున్నారు. పాదయాత్ర చేసినా పొర్లుదండాలు పెట్టినా మూసీ పరీవాహక ప్రాంత ప్రజల వేదన మీకు శాపంగా మారుతుంది'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతీ సందర్భంలో బీఆర్ఎస్ నేతలను ముందస్తు, హౌస్ అరెస్టుల పేరుతో నిర్బంధానికి గురి చేస్తున్నారు.

## బాధపెట్టి ఉంటే మన్నించండి

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేయనున్న జస్టిస్ డీవై చంద్రచూడ్ భావోద్వేగానికి గురయ్యారు. ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడారు. 'ఎవరినైనా బాధపెట్టి ఉంటే నన్ను మన్నించమని కోరుతున్నా' అని ఆయన పేర్కొన్నారు. 'ఈ వ్యవస్థలో అత్యధికంగా ట్రోలింగ్ ఎదుర్కొన్న వ్యక్తిని, న్యాయమూర్తిని నేను' అని ఆయన అన్నారు. 'అవసరంలో ఉన్న వారికి సేవ చేయలిగే స్థితిలో ఉండటం కంటే గొప్ప అనుభూతి ఉండదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా లాంటి దృఢమైన, గౌరవప్రదమైన, అంకితభావం కలిగిన వ్యక్తి సీజేఐగా బాధ్యతలు తీసుకుంటున్నందున నేను కోర్టును వీడుతున్నా ఎలాంటి తేడా ఉండబోదు' అంటూ ఆయన వ్యాఖ్యానించారు.ఆయన రికార్డును ఎవరూ చెరిపేయలేరు: జస్టిస్ సంజీవ్ ఖన్నా సుప్రీంకోర్టును మరింత మెరుగుపర్చాలనే లక్ష్యంతో జస్టిస్ డీవై చంద్రచూడ్ పని చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు.

## బాధపెట్టి ఉంటే మన్నించండి

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేయనున్న జస్టిస్ డీవై చంద్రచూడ్ భావోద్వేగానికి గురయ్యారు. ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడారు. 'ఎవరినైనా బాధపెట్టి ఉంటే నన్ను మన్నించమని కోరుతున్నా' అని ఆయన పేర్కొన్నారు. 'ఈ వ్యవస్థలో అత్యధికంగా ట్రోలింగ్ ఎదుర్కొన్న వ్యక్తిని, న్యాయమూర్తిని నేను' అని ఆయన అన్నారు. 'అవసరంలో ఉన్న వారికి సేవ చేయలిగే స్థితిలో ఉండటం కంటే గొప్ప అనుభూతి ఉండదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా లాంటి దృఢమైన, గౌరవప్రదమైన, అంకితభావం కలిగిన వ్యక్తి సీజేఐగా బాధ్యతలు తీసుకుంటున్నందున నేను కోర్టును వీడుతున్నా ఎలాంటి తేడా ఉండబోదు' అంటూ ఆయన వ్యాఖ్యానించారు.ఆయన రికార్డును ఎవరూ చెరిపేయలేరు: జస్టిస్ సంజీవ్ ఖన్నా సుప్రీంకోర్టును మరింత మెరుగుపర్చాలనే లక్ష్యంతో జస్టిస్ డీవై చంద్రచూడ్ పని చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు. ఆయన 38 రాజ్యాంగ ధర్మాసన తీర్పులు ఇచ్చారని ఈ రికార్డును ఎవరూ అధిగమించలేరని పేర్కొన్నారు.

## ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

జిల్లాలో కొన్ని రైసుమిల్లులను పక్కన పెట్టేవారు. అటువంటివాటికి తావులేకుండా చూడాలి. ప్రైవేటు ఆర్గనైజేషన్ వారు గతంలో ఏవిధంగా సేకరించిందీ పరిశీలించాలి. మార్కెటింగ్, పీఏసీఎస్‌లు, స్వయం సహాయం సంఘాల ద్వారా సేకరణకు చర్యలు చేపట్టాలి. ధాన్యం కొనుగోలుకు నిబంధనలు ఏమీ లేవు. రైతులు ఎక్కడ కావాలంటే అక్కడే విక్రయించుకునేందుకు అవకాశం కల్పించాలి. గత ఐదేళ్లలో ఏ రైస్ మిల్లు ఎన్ని ధాన్యాన్ని సేకరించిందో ఆ వివరాలను నాకు తెలపాలి. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది. కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి' అని ఆదేశించారు. ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులను కోరారు. గ్రేడ్-ఏ ప్రమోట్ చేయాలన్నారు. మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నీరందక పంటలు పండని భూ వివరాలను అందజేయాలని ఆర్డీవోలకు ఆదేశించారు. గోదాముల నిర్మాణాలపై ఆరాతీశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి కస్టోడియన్ అధికారులుగా సీఎస్‌డీ టీలను నియమిస్తున్నామని తెలిపారు.

## ఏక్ హై తో సేఫ్ హై

(మొదటి పేజీ తరువాయి)

ఉంటామని(ఏక్ హై తో సేఫ్ హై) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన శుక్రవారం మహారాష్ట్రలోని ధూలే, నాసిక్‌లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించారు. విపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై విమర్శలు గుప్పించారు. చక్రాలు, బ్రేకులు లేని ఎంవీఏ వాహనంలో డ్రైవర్ సీటును ఆక్రమించుకోవడానికి కూటమి నేతలు పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆ కూటమికి ఒక దశ దిశ లేదన్నారు. అభివృద్ధి అజెండాతో ముందుకొచ్చిన మహాయుతి కూటమిని మరోసారి గెలిపించాలని మహారాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచార సభల్లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ బంటేంగే తో కటేంగే(విడిపోతే నష్టపోతాం) అని నినదించగా, మోదీ బదులిస్తూ 'ఏక్ హై తో సేఫ్ హై' అని పిలుపునిచ్చారు. వినాయక్ దామోదర్ సావర్కర్, శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే దేశానికి ఎన్నో సేవలు చేశారని ప్రధానమంత్రి కొనియాడారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని మహారాష్ట్రకు రప్పించి, సావర్కార్, థాకరే గురించి 15 నిమిషాలు ప్రశంసిస్తూ మాట్లాడించగల సత్తా మీకుందా? అని ఎంవీఏ కూట మి నేతలకు సవాలు విసిరా రు. విభజన రాజకీయాలకు మారు పేరు కాంగ్రెస్ అని మండిపడ్డారు.

## సోషల్ సైకోలపై సీఎం నిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తే ఏ స్థాయి వ్యక్తులైనా వదిలి పెట్టొద్దని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షం సాగిస్తున్న దుష్ప్రచారం, దానిని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డాలతో ముఖ్యమంత్రి సమీక్షించారు. అరెస్టులు, కౌన్సెలింగ్, నోటీసుల దెబ్బకు 'సోషల్ సైకో'లు బెంబేలెత్తుతున్నారని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు తెలిసింది. అదే సమయంలో... 'సైకో ఫ్యాక్టరీ' గుట్టు రట్టు అవుతుండడంతో... రాష్ట్రవ్యాప్తంగా ఏదోఒక రూపంలో అలజడి సృష్టించాలని వైసీపీ ప్రణాళిక రచిస్తున్నట్లు గుర్తించామని చెప్పిన ట్లు తెలిసింది. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం... సోషల్ మీడియా ప్రతినిధుల అరెస్టులపై యాగీ సృష్టించేందుకు వైసీపీ సిద్ధమవుతోందని గుర్తించామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

## సమోసాలు పోయాయని సీఐడీ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం మరో వివాదానికి తెరలేపింది. సమోసాలు పోయాయని ఏకంగా సీఐడీతో విచారణ చేయిస్తున్నది. దీనిపై పెద్ద ఎత్తున రాజకీయ విమర్శలు, వెక్కిరింతలు వస్తున్నాయి. అక్టోబర్ 21న సిమ్లాలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోసమని సీఐడీ మూడు బాక్సుల సమోసాలను ఆర్డర్ ఇచ్చింది.అయితే, ఈ సమోసాలు కార్యక్రమం వద్దకు రాకుండానే దారిమళ్లాయి. దీంతో సీఐడీ ఉన్నతాధికారులు ఈ అంశంపై విచారణ జరిపిస్తున్నారు. ఈ విచారణపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. సమోసాలపై సీఐడీ విచారణ చేపట్టడం తెలివి తక్కువ తనమని, ప్రజా వ్యతిరేకమని మాజీ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్ విమర్శించారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత హేయం


హైదరాబాద్/సిద్ధిపేటజోన్: రేవంత్‌రెడ్డి తన పుట్టినరోజున కూడా తండ్రి వయసున్న కేసీఆర్ మీద, తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తి మీద చేసిన నీచమైన వ్యాఖ్యలు అత్యంత హేయమని మాజీమంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పిచ్చి ప్రగల్బాలు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, నిరంకుశత్వం మాని నిర్మా ణాత్మక నిర్ణయాలపై శ్రద్ధ వహించాలని హితవు పలికారు. శుక్రవారం విడుదల చేసిన వేర్వేరు ప్రకటనల్లో హరీశ్‌రావు సీఎంపై ధ్వజమెత్తారు.




## ఒడియాఫ్ లో పూర్తి వర్క్ లోడ్ సాధనకై ఓయాఫ్ సి ఈ యు ఆధ్వర్యంలో మహాధర్నా




**సంగారెడ్డి అర్బన్ , నవంబర్ 08:** సంగారెడ్డి జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ ను కార్పొరేటికరణను వ్యతిరేకిస్తూ ఒడిఫ్ లో పూర్తి వర్క్ లోడ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఓయాఫ్ సి ఈ యు ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన ధర్నా నిర్వహించారు.మహాధర్నా కార్యక్రమంలో ఓయాఫ్ సి ఈ యు గౌరవ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి ఆర్, ఈశ్వర ప్రసాద్ యూనియన్ అధ్యక్షులు ఎన్ మల్లేశం,ప్రధానకార్యదర్శి నర్సింలు, జే సి ఏం 3 సభ్యులు ఏం లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, కోశాధికారి టీ.రమేష్, కే.రమేష్, యూనియన్ నాయకులు ప్రభాకర్, లాల్ మహమ్మద్, వెంకటస్వామి, అన్నాజీరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల సమస్యలపై పోరాడుతా....
## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి లంటు చంద్రశేఖర్

**సంగారెడ్డి అర్బన్ , నవంబర్ 08:** పట్టభద్రుల సమస్యలపై పొడుతనాన్ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి లంటు చంద్రశేఖర్ అన్నారు. కంది మండలంలో వివిధ గ్రామాల్లోన్ని పట్టభద్రులను కలసి మద్దతు కోరారు. ఉచిత విద్య, వైద్యం, ఉపాధి సాధనకై కృషిచేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలపిస్తే పట్టభద్రుల అభివృద్ధి కి పాటుపడతా అన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయ్యవాది దొడ్ల శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రాడ్యుయేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న చిన జీయర్ స్వామి

శంకర్‌పల్లి: నవంబర్ 08: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి పదవ వార్డు సింగపురంలో నూతనంగా నిర్మించిన మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి శిఖరాధ్వజ విగ్రహ నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి పాల్గొన్నారు. ఉదయం వేద పారాయణం గోపూజతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఆవాహిత దేవత పూజలు, అదివాసాంగ హొమాలు ఆవాహిత దేవత హొమాలు, మూల మంత్ర అనుష్టానములు చతుర్వేద పారాయణములు ఘనంగా జరిగాయి. 10 గంటలకు సామూహికంగా అజరిత సహస్రనామ కుంకుమార్చన మహా మంగళహారతి జరిగాయి. అనంతరం బొడ్డు పద్మమ్మ పాపిరెడ్డి దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి జై ప్రవచనం జరిగింది. పరమహంస పరిబ్రాజకులు త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆగమనం విష్ణు సహస్రనామ పారాయణం స్వామివారి ఆశీరానుగ్రహ భాషను జరిగాయి. సాయంత్రం 6 గంటలకు ఆ వాహిత దేవత ప్రదోషకాల పూజలు స్వామివారికి ధ్యాన దివాసములు చతుర్వేద స్వస్తి రాజోపచార పూజలు జరిగాయి. రాత్రి భక్త బృందంచే భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రాథోడ్, మాజీ జెడ్పిటిసి కళావతి, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విట్టలయ్య, లచ్చయ్య, ఎల్ మాణిక్య రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల నిరసన

## 11వ, పిఆర్సి ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలి

## పెరిగిన వేతనం కార్మికులకు అమలు చేయాలి

## శ్రమ దోపిడికి గురవుతున్న మున్సిపల్ కార్మికులు

సంగారెడ్డి అర్బన్, నవంబర్ 08: మున్సిపల్ కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనాలు అమలు, పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలని అలాగే కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని కార్మికులకు వేతనాలు పెంచకపోతే విధులు బహిష్కరిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఆలోపు 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా విపక్షతకు గురౌతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే కనీస వేతనం రూ.26,000/-లుగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జీఓఆర్టి నెం.60, 63 లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీ వేతనాలను అమలు చేయాలన్నారు. జీఓఆర్టి నెం. 1037లో ప్రతిపాదించిన మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలని చేయాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లు గానే తెలంగాణాలో కూడా రూ.21,000/-ల వేతనం చెల్లించాలి, కొత్తగా నియమించు కున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన



సంస్కారాలకు రూ.30,000/-లు ఇవ్వాలన్నారు. వయస్సు మీరిన, అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సువర్ణ సంగమేశ్ సుగుణమ్మ నర్సింలు లక్ష్మీనారాయణ యాదయ్య నరసమ్మ సంగీత శశికళ వేణు యాదగిరి రాజు సంగమేశ్వర్ లక్ష్మీనారాయణ నరసింహులు యాదయ్య రాజేశ్వర్ నాగరాజు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




## దంత వారోత్సవాల సందర్భంగా ఎం ఎన్ ఆర్ కళాశాల ఆధ్వర్యంలో సంగారెడ్డిలో అవగాహన ర్యాలీ

**సంగారెడ్డి ప్రతినిధి: నవంబర్ 8:** దంత వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పరిధిలోని ఎమ్ ఎన్ ఆర్ కళాశాల దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఐబి నుండి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. దంత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ రూప రాణి, డాక్టర్ సత్య ,ఎంఎన్ఆర్ కళాశాల పిఆర్ఓ దుర్గాప్రసాద్, డాక్టర్ ఎస్ఎస్ వాణి, డాక్టర్ పార్ల వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీ కళాశాల ఆధ్వర్యంలో మహారాజ్‌పేట్‌లో ఉచిత కంటి పరీక్షల శిబిరం ఏర్పాటు

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 8 :(డైలీ రిపోర్ట్):** మహాత్మ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 5వ రోజు స్పెషల్ క్యాంప్‌ను మహారాజ్‌పేట్ గ్రామంలో నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. అమెరికన్ లెసర్ ఐ ఆసుపత్రి వారి సహకారంతో డాక్టర్ సందీప్, నవీన్, డాక్టర్ ఒబులేష్‌లు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో గ్రామంలో ఉచితంగా కంటి సంబంధిత పరీక్షలు ఉన్ని ఉచితంగా చేసి దానికి సంబంధించిన వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బాల్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ పాఠశాల బాగుపడేనా..!!

## ఉపాధ్యాయుల తీరే పాఠశాలకు శాపమా..!!.. ఉద్యోగం కంటే వ్యక్తిగత వ్యాపారం వైపే మొగ్గు..!?



- నంబర్ వన్ స్థానం ముఖ్యమా... విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమా..?
- సెల్ఫోన్ కే పరిమితమై పాఠశాల గదులలో క్లాసులు కూడా చెప్పలేని పరిస్థితి నెలకున్న పాఠశాలలు ఎన్నో...?
- ఎప్పుడు ఉపాధ్యాయుల ధ్యాసంతా ప్రైవేట్ బిజినెస్ వైపే
- ఎక్కడ ఎంత లాభం వస్తుంది ఎక్కడ ఫైనాన్స్ ఇస్తే బాగుంటుంది
- ఓ పక్క ఉపాధ్యాయుల కొరత మరో పక్క ఉపాధ్యాయులు ఉన్నచోట విద్యార్థులు లేక విద్యార్థులు ఉన్నచోట ఉపాధ్యాయులు లేక ఇలాంటి సమస్యలతో ప్రభుత్వ పాఠశాలలు సతమతమవుతున్నాయి
- ఏసీ గదులలో కూర్చుని కుడికాలు వేసుకొనే విద్యాశాఖ అధికారులకు ఏం తెలుస్తుంది.
- లేక జిల్లా ఉన్నత విద్య అధికారులా... ఉన్నత లెక్కలు పంపుతున్నారా లేక ఉన్నదాంట్లో సర్దుబాటు చేసుకుంటున్నారా.?

**అదిలబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మరుగున పడడానికి కారణం ప్రభుత్వ ఉద్యోగులే ప్రధాన సూత్రధారులని చెప్పకనే చెప్తున్నారు. ప్రజలు పాఠశాలలో మనసులే ఉంటారని వారి మనసంతా బిజినెస్లు, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, ప్రవేట్ విద్యా సంస్థల వైపే ఉంటుందని అంటున్నారు. ఎప్పుడు చూసినా సెల్ ఫోన్ కే పరిమితమై పాఠశాల గదులలో క్లాసులు కూడా చెప్పలేని పరిస్థితి నెలకొన్న పాఠశాలలు ఎన్నో..? ఓ పక్క ఉపాధ్యాయుల కొరత, మరోపక్క ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు లేక, విద్యార్థులు ఉన్నచోట ఉపాధ్యాయులు లేక ఇలాంటి సమస్యలతో ప్రభుత్వ పాఠశాలలు సతమతమవుతున్నాయి. నాడు అదే పాఠశాలలో 500 మంది విద్యార్థులు చదివితే నేడు కనీసం 70 మంది విద్యార్థులు లేని పరిస్థితి. పేరుకే మేజర్ గ్రామపంచాయతీల పాఠశాలలు. ఇలాంటి పరిస్థితులు చూస్తుంటే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందినట్లా.. మరుగున పడ్డట్లా...? సమాధానం చెప్పాల్సింది విద్యాశాఖ అధికారులే.. అడ్డగోలుగా ప్రైవేటు పాఠశాలకు అనుమతులు ఇస్తూ కనీసం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ , నాణ్యమైన విద్య చెప్పే ఉపాధ్యాయులు లేక విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రవేట్ పాఠశాలు ఎన్నో ఇలాంటి పరిస్థితులను ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఇదే అలుసుగా మార్చుకుంటున్నారు. మన ఊరు మనబడి కింద ఎన్నో పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, మరి కొన్ని పాఠశాలలకు గదులు లేక చెట్ల కింద చెప్పుకునే పరిస్థితి నెలకొంది. పేరుకే మన ఊరు మనబడి ఎక్కడ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు విద్య బోధన చేసిన సందర్భం లేదు. ఎప్పుడు ఉపాధ్యాయుల ధ్యాసంత ప్రైవేట్ బిజినెస్ వైపే.. ఎక్కడ ఎంత లాభం వస్తుంది.... ఎక్కడ ఫైనాన్స్ ఇస్తే బాగుంటుంది. ఎలా వసూలు చేయాలో ఆ ఆలోచనలు తప్ప విద్యార్థులకు పాఠాలు చెప్పి ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్లాలని ఆలోచన ఇప్పుడు ఉన్న ఉపాధ్యాయులకు మాత్రం కనిపించడం లేదు. ఆంగ్ల బోధన అంటూ హడావిడి చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఓ పక్క ఆంగ్లం, మరొక తెలుగుతో ముద్రించబడిన పుస్తకాలు పంపిణీ చేసినప్పటికీ ఇప్పటికైనా ఉపాధ్యాయులకు కనీస ఆంగ్ల బోధన సరిగా అర్థం కాకపోవడంతో విద్యార్థులకు చెప్పలేని పరిస్థితి.ఆంగ్ల బోధన చేసే ఉపాధ్యాయులను నియమించకపోవడం విద్యార్థుల పట్ల శాపంగా మారుతుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఎస్సీ ,ఎస్టీ వెనుకబడిన తరగతుల పిల్లల తప్ప ఎక్కడ కూడా ఉన్నత స్థాయి, ఉన్న వారి పిల్లలు,లేదా ఉద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఎక్కడ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన సందర్భాలు లేవు. ఎల్కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అంటూ ప్రభుత్వం ఉచిత వరాలను ఇస్తూ బడుగు బలహీన వర్గాల పిల్లలను బలి చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు వరంగా మారుస్తుంది. ఎందుకంటే ప్రభుత్వం ప్రతి ఏటా స్కేల్ పెంచుతూ ఉద్యోగులకు వడ్డీ వ్యాపారం చేసుకునే విధంగా రియల్ ఎస్టేట్ దందా, ప్రైవేట్ ఫైనాన్స్ లు ,ప్రైవేట్ పాఠశాలల్లో పార్ట్నర్షిప్ చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలను మరుగున పడేస్తున్న సందర్భాలు.ఉపాధ్యాయులకు ఉద్యోగ సంఘాల మీద ఉన్న ప్రేమ విద్యార్థుల మీద లేదనేది పలు ఉపాధ్యాయ సంఘాల విమర్శ. యూనియన్ల పేరుతో రాజకీయం చేస్తూ జిల్లా ఉన్నత అధికారులపై ఒత్తిడి తెస్తూ ఇష్టం వచ్చిన దగ్గరికి డిప్యూటేషన్ మీద బదిలీ చేసుకుని విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని విమర్శలు లేకపోలేదు. గ్రామీణ ప్రాంతాలలో తండాలలో గూడేలలో ఉన్న ఉపాధ్యాయులు ఎప్పుడు వెళ్తున్నారో ఎప్పుడు వస్తున్నారో..



అనేది కూడా కనీసం అక్కడ ఉన్న విద్యార్థులకు తెలియదు. ఉదాహరణకి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరు ఎలా ఉన్నా జిల్లాను మొదటి స్థానంలో నిలిచింది. సంతోషమే తప్ప ఎక్కడ కూడా విద్యార్థులకు కనీస పరిజ్ఞానం లేదు. పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు టెస్టులు పెడితే ఎక్కడ కూడా పాస్ అయినా సందర్భాలు లేవు. ఇలాంటి నెంబర్ వన్ స్థానాలు అవసరమా లేక విద్యార్థుల భవిష్యత్ అవసరమా అనేది జిల్లా ఉన్నత అధికారులు ఆలోచించాల్సిందే. ర్యాంకుల కోసం విద్యార్థుల భవిష్యత్తుని నకల్ చిట్టి లతో ఆకలి తీర్చే పరిస్థితి తీసుకొస్తున్నారు. ఇంతటి దారుణం ఎప్పుడు జరగలేదని చెప్పాలి. ఏ పాఠశాలలైనా ఆకస్మికంగాగా పదో తరగతి విద్యార్థులను క్వశ్చన్స్ అడుగుతే ఏ ఒక్క విద్యార్థి చెప్పే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నత పరీక్షల్లో మొదటి స్థానం రావడం నిజంగా అదృష్టమా... దురదృష్టమో తెలియదు. జిల్లా కలెక్టర్ కూడా సరైన దృష్టి పెట్టకపోవడం, విద్యార్థులు ఎంతమంది ఉన్నారు.. పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారా... ఎంతవరకు బోధన జరుగుతుందని పరిశీలించిన సందర్భాలు లేవు. పాఠశాలకు వెళ్లి గదులలో నిలుచుండి విద్యార్థులతో ముచ్చటించి వెళ్లిపోయే సందర్భాలు చూస్తున్నాం ఇది ఇప్పుడున్న కలెక్టర్ల తీరు. ఇక మళ్లీ ఉన్నత పరీక్షలలో మొదటి ర్యాంకు కోసం ఎన్ని తప్పిదాలు చేస్తారో చూడాల్సిందే.ఇలాంటి తప్పిదాలను చేస్తూ ఉపాధ్యాయులకు మరో ఛాన్స్ ఇచ్చినట్లే కదా.. ఇలా అయితే ఉపాధ్యాయులు ఎలా బోధిస్తారో జిల్లా ఉన్నత అధికారులు చెప్పాలి. మన ఊరు మనబడి పాఠశాలలో ఆంగ్ల బోధన జరుగుతుందా తెలుగు బోధన జరుగుతుందా ఏ స్థాయిలో విద్యార్థులు చదువులో ముందుకెళ్తున్నారో పరిశీలించిన సందర్భాలు ఉన్నాయా..? ఏసీ గదుల్లో కూర్చుని కూడికలు వేసుకునే ఈ విద్యాశాఖ అధికారులకు ఏం తెలుస్తుంది. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలంటే ఎంఈఓ ల కొరత.. ఒక్కొక్క ఎంఈఓ కు 2 మండలాల ఇన్చార్జ్ ఇలా అయితే ఎలా పరిశీలన చేసేది. సమాధానం చెప్పాల్సింది ప్రభుత్వమా.. లేక జిల్లా ఉన్నత విద్యాధికారులా.. ఉన్నత లెక్కలు పంపుతున్నారా లేక ఉన్న దాంట్లో సర్దుబాటు చేసుకుంటున్నారా.. అనేది వారి విజ్ఞతకే వదిలేయాలి. ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ స్పందించి ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి వైపు తీసుకువెళ్లి ప్రయత్నం చేస్తారని, బడుగు, బలహీన వర్గాల పిల్లలుకు భవిష్యత్తు కల్పిస్తారని ఆశిద్దాం.



## ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ రహదారుల పరిధిలో సర్వీస్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, కల్వర్టు పనులు తక్షణమే చేపట్టి ప్రమాదాలను నివారించడానికి చర్యలు చేపట్టండి.

### కేంద్ర రోడ్లు, రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ కు విజ్ఞప్తి చేసిన

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

డిల్లీ/ ఏలూరు, నవంబరు 08 (డైలీ రిపోర్ట్): ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ రహదారి పరిధిలో సర్వీస్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, కల్వర్టు పనులు చేపట్టాలని కేంద్ర రోడ్లు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరుకు వెళ్లే ఎన్ ఎచ్-216ఎచ్ రహదారిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఫ్లై-ఓవర్ నిర్మాణం చేపట్టాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.ఎన్ ఎచ్ రహదారిలో 70.465 కి.మీ వద్ద ఉన్న కల్వర్టుకు వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల వంటలు ముంపునకు గురై , నేల కోతకు గురవుతుందని, కల్వర్టు నిర్మాణంపై మొదటి నుంచి రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరో కల్వర్టు నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు 70.465 కి.మీ వద్ద ఉన్న కల్వర్టును 70.385 వద్ద ఉన్న కల్వర్టు ద్వారా వరద నీటి ప్రవాహాన్ని మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మచిలీపట్నం ఓడరేవుకు కార్గో రవాణా చేసే వాహనాల వల్ల ఏర్పడే భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తుక్కులూరు (కి.మీ. రాయి నెం.69) నుంచి నూజివీడు మున్సిపల్ ఏరియా చివరి (కి.మీ. రాయి నెం.75) వరకు ఇరువైపులా 6 కి.మీ సర్వీస్ రోడ్డు కనెక్టివిటీ, నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరు కూడలి వరకు ఫ్లైఓవర్ నిర్మాణం తుక్కులూరు వద్ద నుంచి హనుమాన్ జంక్షన్ మీదుగా నూజివీడు 216ఎచ్ రహదారికి 69 కి.మీ వరకు మరో ఫ్లైఓవర్ నిర్మాణం వంటి ప్రతిపాదిత పనులకు సంబంధించిన అంచనాలు సిద్ధం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.జీలుగుమిల్లి నుంచి కొవ్వూరు వయా కన్నాపురం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 365 (బీ బీ) ప్రాజెక్ట్ హైవే అలైన్‌మెంట్ ను కన్నాపురం ఆనుకుని బైపాస్ రోడ్డుగా మార్చారని, కాబట్టి పాత అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని, ప్రతిపాదిత జాతీయ రహదారిని కన్నాపురం నుంచి వెళ్లేలా అనుమతించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఆక్వా రైతులు చేపల ఎగుమతులు, చేపలకు వేసే దాణా రవాణాకు భారీ వాహనాల రద్దీ దృష్ట్యా కైకలూరు నియోజకవర్గంలోని వడ్లమన్నాడు-పెదలంక వయా గురువాయుపాలెం, సంతోషపురం, భాస్కరావుపేట, పెదలంక రహదారి, ఎస్ ఎచ్-304, ఎస్ ఎచ్ -231 పరిధిలోని వడలి-తాడినాడ, భీమవరం- గుడివాడ, కైకలూరు- కలిదిండి రహదారుల విస్తరణ, అభివృద్ధికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.289.00 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నూజివీడు, చింతలపూడి, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో శిధిలావస్థకు చేరి దెబ్బతిన్న రహదారుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సింగిల్ లేన్ రహదారిని డబుల్ లేన్‌గా 7 మీటర్లు అభివృద్ధి చేయాల్సి ఉందని, ఈ నేపథ్యంలో రవికంపాడు, చింతలపూడి, దిగవల్లి- వలసపల్లి రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వ పథకం సిఆర్ఐఎఫ్ ( సి ఐ ఆర్ ఎఫ్) - కేంద్ర రహదారి మరియు మౌలిక సదుపాయాల నిధి) నిధులు రూ.101 కోట్లు మంజూరు చేసి, భారీ వాహనాల రాకపోకల వల్ల అంతరాయం లేకుండా ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరారు.తాను చేసిన విజ్ఞప్తులకు కేంద్ర రోడ్లు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఉమా శంకర్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు కొల్చారంలో రైతు దీక్ష





నర్సాపూర్ ,నవంబర్ 08 (డైలీ రిపోర్ట్): కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు కొల్చారంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు , నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అధ్యక్షతన రైతు దీక్ష చెపట్టడం జరుగుతుంది,కావున రేపు కోల్చారం లో జరగబోయే దీక్ష సభాస్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునితారెడ్డి తాజా మాజీ జెడ్పీటీసీ సంతోష్ మేఘమాల, బారాసా శ్రేణులు పాశం శ్రీనివాస్ రెడ్డి , అరిగెరమేష్, యువ నాయకులు సంతోష్ రావు, ముత్యం ప్రవీణ్ గుప్త, రవితేజారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్త ,నర్సాపూర్ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, షేక్ హుస్సేన్, జితేందర్ రెడ్డి, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరుకావడం జరిగింది.

# రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన

## దేశంలోనే అత్యంత భారీ స్థాయిలో సూర్య దేవాలయం నిర్మాణం

### ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి

### ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు

### సబ్బండవర్గాల సంక్షేమమే మాధ్యేయం





**పటాన్చెరు ,నవంబర్ 08( డైలీ రిపోర్ట్):** ఉత్తర భారతీయుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో పటాన్చెరు సాకి చెరువు కట్టపైన అత్యంత సుందరంగా, అన్ని సౌకర్యాలతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతీయులు సూర్య భగవానుడిని ఆరాధిస్తూ నిర్వహించే చట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడి దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్చెరు ప్రాంతం నిలుస్తోందని తెలిపారు.. నియోజకవర్గంలో నివసిస్తున్న ఉత్తర భారతీయుల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగు ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ వారి అభివృద్ధికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, గూడెం విక్రం రెడ్డి, పృథ్వి రాజ్, శ్రీధర్ చారి, సందీప్ శా, కిషన్, సంజయ్ సింగ్, ఉత్తర భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# సంగారెడ్డి పట్టణంలో జోరుగా గుట్కా అమ్మకాలు

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 08 :** జిల్లాలో నిషేధిత గుట్కా వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. కర్ణాటక, మహారాష్ట్రలో వీటిపై నిషేధం లేకపోవడంతో గుట్టుగా తీసుకొచ్చి దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. అక్కడ ఒక్కో ప్యాకెట్ రూ.2 కొనుగోలు చేసి ఇక్కడ రూ.10నుంచి 20వరకు విక్రయిస్తున్నారు. ఇలా నెలకు రూ.లక్షల్లో వ్యాపారం చేస్తున్నా యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నది. ప్రభుత్వం వీటి విక్రయాలను నిషేధించినా.. అక్రమార్కులు మాత్రం లెక్కచేయడం లేదు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీగా గుట్కా ప్యాకెట్లను జిల్లాకు తీసుకొస్తున్నారు. సంగారెడ్డి లింగంపల్లి కేంద్రంగా కేటుగాళ్లతో కలిసి ఏపీ, తెలంగాణకు చెందిన అక్రమార్కులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. గుట్కాకు అలవాటుపడిన వ్యక్తులు ఎన్ని డబ్బులైనా చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు రెండు, మూడింతల లాభానికి విక్రయిస్తున్నారు. పోలీసులు జిల్లా సరిహద్దుతో పాటు జిల్లాలో సైతం దాడులు చేసి గుట్కాలు పట్టుకుంటున్నారు. వీటిని రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అధిక లాభాలకు అలవాటు పడిన అక్రమార్కులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. దీంతో జిల్లాలో గుట్కా, ఖైనీ అక్రమ రవాణా, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసులు, టాస్క్‌ఫోర్స్ విభాగం అధికారులు తరుచూ దాడులు నిర్వహిస్తున్నా ఈ దందాకు అడ్డుకట్టపడటం లేదు. గుట్కా విక్రయాలు శేర్లింగంపల్లి హెూల్సేల్ కేంద్రంగా సంగారెడ్డికి తరలిస్తున్నట్టుగా సమాచారం ఇట్టి విషయాన్ని జిల్లా పోలీసు అధికారులు దృష్టిలో పెట్టుకొని సంగారెడ్డిలోని పట్టణంలో ఉన్న అన్ని కిరణా షాపులు తనిఖీలు చేసి ప్రభుత్వం నిషేధించిన గుట్కా కట్టడి చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.





## ఘనంగా చేవెళ్ల అసెంబ్లీ మాజీ ఇన్చార్జి దేశమల్ల ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు

**శంకర్ పల్లి నవంబర్ 08:(డైలీ రిపోర్ట్):** చేవెళ్ల అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ దేశమల్ల ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శంకర్పల్లి మండల,మున్సిపల్ నాయకులు ఆంజనేయులుతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల %దీ=వా% పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, బీసీ మండల అధ్యక్షుడు లింగం ముదిరాజ్, రంగయ్య గారి శ్రీనివాస్, నర్సింలు, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపులారం గ్రామ మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శంకర్ పల్లి నవంబర్ 08:(డైలీ రిపోర్ట్):** శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామంలో మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ముందు కేక్ కట్ చేసి టపాసులు కాల్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సామయ్య, భయానంద్, గొట్టయ్య, నాగమణి, సురేందర్, జయంత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించడానికి అన్ని శాఖలు కలిసి పని చేయాలి

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్



**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 08 (డైలీ రిపోర్ట్):** యూనిసెఫ్, నల్సార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పోక్సో విక్టిమ్ కు అందించవలసిన తక్షణ చర్యలపై మెడికల్ ఆఫీసర్స్, యస్.హెచ్.ఒ. లకు జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డిలో ఒరియంటేషన్ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను నియంత్రించడానికి అన్ని శాఖలు కలిసి పని చేయాలని అన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న పోక్సో నేరాలలో బాధితులకు అందించే సేవల అమలులో పోలీసు శాఖ ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి వివరించారు. అనంతరం నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ మాట్లాడుతూ... అన్ని శాఖలు సమన్వయంతో పని చేసినప్పుడే బాధితులకు సత్వర న్యాయం చేయగలమన్నారు. ఒక పోక్సో కేసును నిర్ధారించడానికి విద్యా శాఖ ఇచ్చే బోర్న్ ఆఫ్ ఐడి కీలకం అని, అదేవిధంగా ఎలాంటి సమయం లోనైన స్పందించి, మెడికల్ ఎగ్జామినేషన్ మెడికల్ శాఖ మరియు బాధితులకు షెల్టర్ కల్పించేందుకు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇలా వివిధ శాఖలు కలిసి పని చేసినప్పుడే బాధితులకు సత్వర న్యాయం చేయగల మన్నారు.యస్.హెచ్.ఒ లు ఫీల్డ్ లెవల్లో ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై అడిగిన ప్రశ్నలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ , డా. సుధా (యఫ్.యస్.ఎల్.డిపార్ట్మెంట్) వివరణతో కూడిన సమాధానాలు చెబుతూ.. అధికారులకు అవగాహన కల్పించడం జరిగింది. యూనిసెఫ్ డేవిడ్ రాజు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండని వారందరూ బాలలు గా గుర్తించ బడతారని అలాంటివారు నేరం చేసినట్లయితే వారిని సిసిఎల్స్ గా పరిగణించవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ, యునిసెఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ డేవిడ్ రాజ్, డా. సుధా యఫ్.యస్.ఎల్. డిపార్ట్మెంట్, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్ జిల్లా పోలీసు అధికారులు, డిజిపిఓ రత్నం. సిడబ్ల్యుసి ఇంచార్జీ విష్ణు మూర్తి, డీఎస్పీ లు సత్తయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రమేష్, డీసీఆర్బీ. ఇన్స్పెక్టర్ బి. రమేష్,కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీల, భరోసా టీమ్, జిల్లా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా







**సంగారెడ్డి జిల్లా బ్యూరో నవంబర్ 08(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని నాగ్వార్ గ్రామంలో ఎస్.బి.ఎఫ్ కాటన్ కార్పొరేషన్ నందు శుక్రవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 3 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతోంది. ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా రావడం, సకాలంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులు మేలు జరుగుతుందని తెలిపారు.పత్తి రైతులకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం విస్తృతమైన చర్యలు తీసుకుంటోంది.ఈ కేంద్రం ద్వారా పత్తి రైతులకు తమ పంటకు కేంద్ర ప్రభుత్వం అందించే సురక్షితమైన ధర అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోబడినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పత్తిని మంచి ధరకు విక్రయించుకోవాలని సూచించారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు పత్తిని బాగా ఆరబెట్టుకోవాలని సూచించారు, ఆరబెట్టడం ద్వారా పత్తి తూకం కచ్చితంగా ఉండి మంచి ధర అందే అవకాశం ఉంటుంది.తేమ శాతం 8 నుండి 12 లోపు వుండే విధంగా చూసుకోవాలమని రైతులకు మంత్రి సూచించారు.కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తి రకాలకు అనుగుణంగా,మేలు రకం పత్తి: రూ. 7521, మధ్య రకం పత్తి: రూ. 7471, మూడోవ రకం పత్తి: రూ. 7121 ధరలు ఉన్నాయని తెలిపారు.ఈ ధరలు మార్కెట్‌లో రైతులకు మంచి ఆదాయాన్ని అందించే అవకాశం కల్పిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావడం ద్వారా సురక్షితమైన ధరలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ పత్తి కొనుగోలు కేంద్రం నందు రైతులకు అవసరమైన సౌకర్యాలు, ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు.సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా), వ్యవసాయ, మార్కెట్, రవాణా శాఖ అధికారులందరూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు.ఈ పత్తి కొనుగోలు కేంద్రం ను రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఆర్.డి.ఓ రామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఏ.డి.ఏ సత్యనారాయణ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముత్తంగి గాయత్రి కాలనీలో పార్కు స్థలం కబ్జా?

### పాత్రికేయ సమావేశం నిర్వహించిన గాయత్రి కాలనీవాసులు



**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 8( డైలీ రిపోర్ట్ ):** ఇటీవల తెల్లాపూర్ మున్సిపాలిటీలో కలిసిన ముత్తంగి గాయత్రి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు, 2007 సంవత్సరంలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు కట్టుకొన్నామని ఈ లేఅవుట్‌లోనున్న 1500 గజాల పార్కు స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముత్తంగి గ్రామపంచాయతీ ఈవో దయానంద్ కు పటాన్‌చెరు ఎంపీడీవోకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసామని తెలిపారు, కబ్జా కార్యక్రమానికి కొంత విరామం ఇచ్చిన అక్రమార్కులు ఇటీవల పార్కు స్థలంలో కోర్టు ఆర్డర్ ఉందని బోర్డులు పాతి పార్కు స్థలాన్ని హస్తగతం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి విడిపించకపోతే కాలనీలో పిల్లలు ఆడుకోవడానికి




పార్కు లేకుండా పోతుందని పండుగల సమయంలో కాలనీ వాసులంతా ఒక దగ్గర కలిసి వేడుకలు నిర్వహించుకునే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ముత్తంగి గ్రామము తెల్లాపూర్ మున్సిపాలిటీలో చేరినందున మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని పార్కు స్థలాన్ని కబ్జా కోరల నుండి విడిపించాలని కోరారు,

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707